క్లుప్తంగా

రెడ్ బకెట్ బిర్యానీ షాప్ సీజ్



రెడ్ బకెట్ బిర్యానీ షాప్‌ను సీజ్ చేస్తున్న మున్సిపల్ అధికారులు

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలోని రామ లింగేశ్వర టాకీస్ రోడ్డులో ఉన్న రెడ్ బకెట్ బిర్యానీ షాపును మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. రెడ్ బకెట్ బిర్యానీ తినడం వల్ల వాంతులు అయ్యాయని ఓ కస్టమర్ ఫిర్యాదు చేయడంతో కమిషనర్ పి. రామానుజులరెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది షాప్‌ను పరిశీలించారు. దీంతో చికెన్ వాసన వస్తుండటంతో ఆ షాపును సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది కొండేటి వెంకన్న, పిడమర్తి ప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : సంక్రాంతి పండుగ కావడంతో గత మూడు రోజులుగా తిమ్మాపురంలోని అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతుంది. సోమవారం కూడా క్షేత్రానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. ఆదివారం క్షేత్రంలో మహాసౌరహోమాన్ని వైభవంగా నిర్వహించారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన శివ మాలధారులు కూడా క్షేత్రాన్ని దర్శించుకొని పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, డాక్టర్ గంట దయాకర్‌రెడ్డి, గనపురం నరేష్, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ, మాలధారులు వెంకటేష్, ఇంద్రదాసు, కుమారస్వామి, రమేష్, ఉమేష్, సంతోష్, వెంకటేష్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

31 వరకు గడువు

తిరుమలగిరి : జవహర్ నవోదయ పాఠశాల ప్రవేశాలకు ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతూ ఉండాలన్నారు. విద్యార్థి 2011 మే 1 నుంచి 2013 ఏప్రిల్ మధ్య జన్మించి ఉండాలన్నారు. పరీక్షకు ప్రశ్నాపత్రం 3 విభాగాలుగా ఉంటుందని తెలిపారు. ప్రతి విభాగంలో ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలు ఉంటాయన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



రూ.5లక్షలు అందజేసిన దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అర్వపల్లి : మండల పరిధిలోని కోడూరు గ్రామంలో పునర్నిర్మిస్తున్న శంభులింగేశ్వరస్వామి దేవాలయానికి సోమవారం గ్రామానికి చెందిన వీరెల్లి వెంకట్‌రెడ్డి–రత్నమాల దంపతులు రూ.5,01,116, కంకరబోయిన యాదగిరి–జ్యోతి దంపతులు రూ.25,116 విరాళాలను ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుయ్యని బాబు, నిద్ర విద్యాసాగర్, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ, డాక్టర్ రాము, బాకు మల్లయ్య, బిక్కి రమేష్, పి.మోహనాచారి, పి.యాదయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మద్దిరాల : మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను సోమవారం పోలుమల్ల గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవి కల్యాణం

చివ్వెంల : ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం గోదాదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి వేద పండితులు వివాహం జరిపించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు చకిలం కృష్ణకుమార్, కట్టికోల మధుసూదన్, బందకవి కృష్ణమోహన్ పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న వేద బ్రాహ్మణులు

పిల్లలంతా బడికి వెళ్లేలా..

- బడి బయట ఉన్న పిల్లల గుర్తింపునకు విద్యాశాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్
- ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న అధికారులు
- మండలంలో ఇప్పటి వరకు 10 మంది పాఠశాలల్లో చేరిక

పెన్‌పహాడ్ : పాఠశాలలకు వెళ్లకుండా కూలీ పనుల్లో తల్లిదండ్రులకు సహాయం చేస్తూ, ఇల్లు గడవక దుకాణాలు, హోటళ్లలో పని చేస్తున్న పిల్లలు మండల వ్యాప్తంగా చాలా మంది ఉన్నారు. ఇలా బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యాశాఖ స్పెషల్ డ్రైవ్ ప్రారంభించింది. వివిధ కారణాలతో పిల్లలు పాఠశాలలకు వెళ్లకుండా డ్రాపవుట్ అవుతున్నారు. దీంతో ప్రతి సంవత్సరం 6 నుంచి 19ఏళ్లలోపు పిల్లలు ఎంత మంది బడి బయట ఉన్నారన్న అంశంపై విద్యాశాఖ సర్వే చేపడుతోంది. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకుంటుంది.

మండలంలో ప్రత్యేక చర్యలు..

పెన్‌పహాడ్ మండలంలో 29 గ్రామాలు ఉన్నాయి. వీటి పరిధిలో బడిబయట పిల్లలను గుర్తించేందుకు మండల విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. సీఆర్పీలకు ఇదివరకే శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు కాని వారు, బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ మొదలైంది. ఈ మేరకు మండల విద్యాధికారి నకిరేకంటి రవి ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ సర్వే ద్వారా బడిఈడు పిల్లలతో పాటు దివ్యాంగులను సైతం గుర్తించనున్నారు.



సర్వే చేస్తున్న అధికారులు

9నుంచి సర్వే..

ఈ నెల 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 10రోజుల పాటు మండలం వారీగా విద్యాశాఖ ఆధ్వర్యంలో సీఆర్పీలు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, విలీన విద్యాబోధకులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చదువుమానేసిన పిల్లల వివరాలు సేకరిస్తున్నారు. ఈ సర్వే ద్వారా ఇప్పటివరకు మండలంలో 31 మంది చిన్నారులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. వారిలో పది మందిని పాఠశాలల్లో చేర్పించారు.

బడిఈడు పిల్లలకు విద్యనందించడమే లక్ష్యం



మండలంలో బడిబయట ఉన్న పిల్లల గుర్తింపు సర్వే జరుగుతుంది. గుర్తించిన వారిని స్థానిక పాఠశాలల్లో చేర్పిస్తారు. ఈ నెల 18వ తేదీ వరకు సర్వే చేస్తాం. విద్యాహక్కు చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలకు విద్యనందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం.

– నకిరేకంటి రవి, ఎంఈఓ

విద్యార్థుల గుర్తింపు ఇలా..

ఈ సర్వే ద్వారా చదువు మధ్యలో మానేసిన వారిని గుర్తించి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పాల్సి ఉంటుంది. సర్వే అనంతరం బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాక ఆ గ్రామంలో బడికి వెళ్లని పిల్లలు ఎవరూ లేరని ప్రధానోపాధ్యాయులు రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి ఉంటుంది. 1 నుంచి 8వ తరగతి వరకు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే టీసీ అవసరం లేకుండా అడ్మిషన్ ఇస్తారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పిన వివరాలు ఈ నెల 25వరకు ఉన్నతాధికారులకు చేరుతాయి.

బీఆర్ఎస్‌తోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి



బి.చందుపట్లలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మంత్రి

చివ్వెంల : బీఆర్ఎస్‌తోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గంలో గత 50 సంవత్సరాల పాలనలో జరుగని అభివృద్ధి పనులు ఎనిమిది సంవత్సరాల్లో చేసి చూపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్‌రావు, ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, సర్పంచ్ బోయిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీలో పలువురి చేరిక



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో వివిధ పార్టీల నాయకులు సోమవారం బహుజన సమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఎస్పీ గ్రామశాఖ అధ్యక్షుడు పిడమర్తి లింగరాజు గ్రామ సెంటర్‌లో పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంభా శివ గౌడ్, జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్, జిల్లా అధ్యక్షుడు బుడిగే మల్లేష్ యాదవ్, సూర్యాపేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ నకెరకంటి వెంకన్న, ఆత్మకూరు మండల అధ్యక్షుడు మధుమహదేవ్, ఉపాధ్యక్షుడు పొట్టపెంజర వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి పిడమర్తి కోటేష్, కోశాధికారి పొట్టపెంజర అర్జున్, సలహాదారులు పొట్టపెంజర రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై అవగాహన



తుంగతుర్తి: మాట్లాడుతున్న డాక్టర్ వెంకటరమణ

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 నుంచి నిర్వహించే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా డీఐఓ డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగుపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్ల అద్దాలను పంపిణీ చేయాలన్నారు. ఈ నెల 19న తుంగతుర్తి, తూర్పుగూడెం గ్రామాల్లో కంటి వెలుగు శిబిరం ప్రారంభమవుతుందని, కంటి వెలుగు ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే మండల పరిధిలోని సూర్య తండాలో వైద్యసిబ్బంది కంటి వెలుగుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగునాయక్, హెచ్ఈఓ సముద్రాల సూరి, పీహెచ్ఎన్ సైదమ్మ, వాసవి, సోమన్న, చారి, యాదగిరి, సంధ్యారాణి, స్రవంతి, భారతి, జయమ్మ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు కంటి వెలుగు ప్రారంభం

ఆత్మకూరు (ఎస్) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం ఈ నెల 18న ఆత్మకూరు, ఏపూర్ గ్రామాల్లో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ రాజకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం



సూర్యాపేట రూరల్ : బాలెంలలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న వట్టె జానయ్య యాదవ్

సూర్యాపేట రూరల్ : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని బాలెంల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల్, రవి, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

తుంగతుర్తి : క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం గుడితండాలో ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జైపాల్‌నాయక్, అంజి, మహేందర్, పరశురాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో పండుగలకు పూర్వ వైభవం



చివ్వెంల : బి.చందుపట్లలో ముగ్గులను పరిశీలిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



చివ్వెంల : దురాజ్‌పల్లి గ్రామంలో ముగ్గులను పరిశీలిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్



సూర్యాపేట : ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు చీరలు అందిస్తున్న కౌన్సిలర్

చివ్వెంల : తెలంగాణ రాష్ట్రంలో పండుగలకు సీఎం కేసీఆర్ పూర్వ వైభవం తెస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం బి.చందుపట్ల గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్‌రావు, ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్, మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలను పరిశీలించిన ఎంపీ

చివ్వెంల : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ ఆదివారం పరిశీలించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మండల నాయకులు పాల్గొన్నారు.

జి షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో..

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45వ వార్డులో సంక్రాంతి పండుగ రోజున వారి వారి ఇంటి ఎదుట 350 మంది మహిళలు ముగ్గులు వేశారు. దీంతో కాలనీలో ప్రతి ఇంటికీ తిరిగి మహిళలు వేసిన ముగ్గులను పరిశీలిస్తూ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు అప్పం శ్రీనివాస రావులు చీరలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, మాజీ కౌన్సిలర్ సయ్యద్ సలీం, నూకల వెంకటరెడ్డి, పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు మిట్టకోల యుగంధర్, జిల్లా నాయకులు పిషిక వీరయ్య, యువజన నాయకులు కొంగరి ఉపేందర్, పున్న వెంకన్న, వొవాల్ దాస్ జగదీష్, డాక్టర్ శిరీష, డాక్టర్ ప్రమీల, డాక్టర్ దుర్గా భాయ్, రాచకొండ శ్రీనివాస్, గుడగంట్ల విద్యాసాగర్, గుడగుంట్ల లక్ష్మి, తెరటపల్లి సతీష్, బెజగం ఫణీంద్ర, మిట్టపల్లి రమేష్, వుల్లి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సంక్రాంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని అన్నారం, సంగెం గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మిట్టగడ్డుల అనోక్, ఏశమల్ల సుశీల, ఎంపీటీసీ ఎలేజర్, ఉపసర్పంచ్ లింగయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సృజన్, రాకేష్, వెంకటేశ్వర్లు, అనిల్, సాయిప్రసాద్, మహేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : సంక్రాంతి పండుగను పరస్కరించుకొని ఫణిగిరి గ్రామంలో బుక్కరాజు నాగరాజు జ్ఞాపకార్థం 2011–12 టెన్త్ బ్యాచ్‌కు చెందిన అతడి స్నేహితులు, అలాగే బాసకర్ల నిర్మలదేవి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు, ఈటూరు గ్రామంలో జువారి ఆగ్రో కెమికల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జువారి జైకిసాన్ జంక్షన్ సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, సర్పంచ్‌లు గట్టు నర్సింహారావు, పేరాల సరితయాదగిరి, ఎంపీటీసీ జంపాల శోభరాజు, ఉపసర్పంచ్‌లు ఎర్ర నరేష్, సోమన్న, జువారి కంపెనీ మేనేజర్ దీకొండ సంపత్, అశోక్, సతీష్, నాతి మహేష్ పాల్గొన్నారు.

బహుమతుల పంపిణీ

అర్వపల్లి : సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించారు. రామన్నగూడెంలో నిర్వహించిన కబడ్డీ పోటీలో వజ్జె కార్తీక్, దోరెపల్లి సాయి టీంలు బహుమతులు గెలుచుకున్నాయి. అలాగే జాజిరెడ్డిగూడెంలోని జెడ్పీహెచ్ఎస్‌లో యాదవసంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పర్సాయపల్లి సర్పంచ్ పుప్పాల శేఖర్ ముగ్గులు, కబడ్డీ, రసాకసి పోటీలను నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. తిమ్మాపురంలో వైస్‌ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి



సూర్యాపేట రూరల్ : మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం

సూర్యాపేట రూరల్ : ఈ నెల 18న ఖమ్మం జిల్లాలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, పార్టీ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామసభలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఈ నెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ కోరారు. సోమవారం మండలంలోని అనాజిపురం, దోసపహాడ్, నాగులపహాడ్, నారాయణగూడెం, అన్నారం బ్రిడ్జి, అన్నారం, పొట్లపహాడ్, మాచారం, పెన్‌పహాడ్, దుబ్బతండా, మహ్మదాపురం, సింగారెడ్డిపాలెం గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మామిడి అంజయ్య, దంతాల వెంకన్న, నాగార్జున, ధనియాకుల కోటమ్మ సత్యనారాయణ, మండలి మల్లయ్య, శ్రీనివాస్, రమణ, రామినేని కృష్ణయ్య, వెంకన్న, బొబ్బయ్య, షరీఫుద్దీన్, కొండేటి రజినీసుధాకర్, పుల్లెంల పాపయ్య, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఖమ్మంలో బుధవారం జరిగే బీఆర్ఎస్ జాతీయ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం జాజిరెడ్డిగూడెంలో సమావేశమై మాట్లాడారు. సమావేశంలో మండల సీనియర్ నాయకుడు మామిడి సత్యనారాయణ, ఉపసర్పంచ్ వల్లాల రమేష్, తాటిపాముల జలేందర్, బోయపల్లి వీరసోములు, నర్సింహ, కుంభం యాగయ్య, గీస వీరయ్య, మామిడి రాజ్‌కుమార్, డాక్టర్ మామిడి విజయ్, డి.రామ్మూర్తి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

సూర్యానాయక్‌తండాలో..

బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని సూర్యానాయక్‌తండా సర్పంచ్ లునావత్ స్వాతిరవీందర్ నాయక్, ఉపసర్పంచ్ సుజాతసంజీవ్‌నాయక్ కోరారు. సోమవారం సభ విజయవంతానికై తండాలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వీరన్న నాయక్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెంలో సోమవారం 500 మందితో ర్యాలీ నిర్వహించి సభను జరిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సూరు వీరయ్య, సూరు సత్యనారాయణ, బొబ్బలి వీరయ్య, వాడపల్లి రమేష్‌తోపాటు మరికొంతమంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీను, కె.సోమయ్య, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తుంగతుర్తి : వెంపటిలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటి జెడ్పీహెచ్ఎస్‌లో 1998–99 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవీందర్, ఎల్లయ్య, లింగయ్య, సుమలత, ఇందిర, యోగిత, శోభ, రమేష్, శ్రీనివాస్, ప్రేమయ్య, వెంకన్న, రామచంద్రు, సతీష్, మురళీ పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని చిన నెమిల క్రాస్ రోడ్డులోని రామకృష్ణ విద్యామందిర్‌లో 2000–2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాప రవి, రావుల హన్మంతు, కాస వాసు, గుర్రం యాదగిరిగౌడ్, జలగం యాకస్వామి, దాసోజు శంకర్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

సంక్షిప్తంగా..

పేదలకు సేవలందించిన వారిని మరువరాదు

అర్వపల్లి : పేదలకు సేవలందించిన వారిని ఎప్పటికీ మరువరాదని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా గాయకుడు మేడిపల్లి వేణు అన్నారు. జాజిరెడ్డిగూడేనికి చెందిన పాస్టర్ల సంఘం జిల్లా నాయకుడు, సామాజిక సేవకుడు రెంటాల రవికుమార్ అలియాస్ అంటోని జ్ఞాపకార్థం దిశ సేవాసంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్ రూపొందించిన కరపత్రాలను సోమవారం గ్రామంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిటైర్డు టీచర్ గొల్లబోయిన అక్కులు, వెంకన్నబాబు, రెంటాల కరుణకుమార్, డేవిడ్‌కుమార్, సైమన్‌చార్లెస్, అనుములపురి జానకిరాములు, ఏఎన్ఎం శకుంతల పాల్గొన్నారు.

అర్వపల్లికి చేరిన ఉత్సవ విగ్రహాలు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల(జాతర) నేపథ్యంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ధనుర్మాసోత్సవాలు పూర్తయినందున ఆదివారం ఉత్సవ విగ్రహాలు, మకర తోరణాలు, బ్రహ్మోత్సవాలకు వినియోగించే వాహనాలను అర్చకులు జాజిరెడ్డిగూడెం నుంచి అర్వపల్లి ఆలయానికి ఆనవాయితీ ప్రకారంగా తీసుకొచ్చారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి అర్వపల్లి దేవాలయంలో 15రోజులపాటు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి.

పెద్దగట్టు చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

చివ్వెంల : శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర చైర్మన్ కోడి సైదులు, డైరెక్టర్లు జటంగి వెంకటేశ్వర్లుయాదవ్, చింత కాయల జానయ్య, కాసం శ్రీనివాస్, మెంతబోయిన వెంకన్నను వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన మల్లేష్ యాదవ్, బయ్య వెంకన్న, చిన్న పుల్లయ్య, మున్న సైదులు, వీరబోయిన సైదులు, దండ సతీష్, సందీప్, మల్లేష్, ఉప్పల సైదులు, శ్రీనాథ్, వీరబోయిన మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మద్దిరాల : పోలుమల్ల గ్రామానికి చెందిన కసనబోయిన మంగమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ శిలివేరు భవాని లింగరాజు, ఆరాధ్య ఫౌండేషన్ మండల బాధ్యులు తన్నీరు మహేష్, నాగరాజు, బద్రి, వెంటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముక్కుడుదేవులపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ విద్యార్థి విభాగం మండల మాజీ అధ్యక్షుడు, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు రావుల వెంకన్నకు సోమవారం మాజీ క్రీడాకారులు కోడి రవికుమార్, సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో గునగంటి వెంకన్న, బొల్లికొండ భిక్షం, సింహాద్రి పాల్గొన్నారు.

అనాథలను ఆదుకోవడమే లక్ష్యం

నూతనకల్ : సమాజంలోని అనాథలను, పేద వారిని ఆదుకోడమే జనం కోసం మనం గ్రూప్ సభ్యుల లక్ష్యమని గ్రూప్ సభ్యులు అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు బత్తుల బాలమ్మకు గ్రూప్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు ఉడుగుల మురళీ, మేడిపల్లి అశోక్, అనంతుల పవన్, శివకోటి ఉపేంద్రచారి, నాగార్జున, ఏలేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తగా బస్సులు నడపాలి

భానుపురి : ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ ఆర్టీసీ డ్రైవర్లు జాగ్రత్తగా బస్సులు నడపాలని సూర్యాపేట ఆర్టీసీ డీఎం సురేందర్ అన్నారు. సోమవారం పట్టణంలోని సూర్యాపేట ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ శివకుమార్, చంద్రశేఖర్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'సంక్రాంతి' వేడుకలు

సంక్రాంతి వేడుకలను సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళలు ఇళ్ల ఎదుట రంగులతో ముగ్గులు వేశారు. చిన్నారులు పతంగులు ఎగురవేశారు. గ్రామాల్లో గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేటలోని 5వ వార్డులో గంగిరెద్దు విన్యాసం చూస్తున్న ఎంపీ బడుగుల



నాగారం : పస్తాలలో బసవన్నకు కానుకలు అందజేస్తున్న గ్రామస్తులు



సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్‌లో ముగ్గు వేస్తున్న యువతి